## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## భారీగా పెరిగిన యాదాద్రి ఆదాయం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 329 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 22 నవంబర్ 2025


### రాయపూర్‌లో మూడ్రోజుల పాటు

## డిజిపిల సమావేశం

హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు




### శ్రీవారిని దర్శించుకున్న

## రాష్ట్రపతి

- ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి






## హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి మిగతా2లో...

### త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్

# యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశాని కి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజ నీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసి ంచారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణ మన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబ డని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మ హోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి కోరారు.

### పూర్తికాలం సిఎంగా

## సిద్ధరామయ్యే...

- ఊహాగానాలకు తెరదించిన డికె



**బెంగళూరు,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కర్ణాటకలో సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆ పదవిని కట్టబెట్టబోతు న్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు మిగతా2లో...

### అబద్ధాల ప్రచారంలో

## కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు




## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

- పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు
- హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**అమరావతి,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం మిగతా2లో...

### దుయాయ్ ఎయిర్ షోలో

## ప్రమాదం

ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్




**న్యూఢిల్లీ, 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. మిగతా2లో...

### తెలంగాణలో భారీగా

## ఐపిఎస్‌ల బదిలీ

- పలు జిల్లాలకు కొత్త ఎస్పీల నియామకం




**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామందిని బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితులయ్యారు. ఇక నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మిగతా2లో...




### పంచాయితీ రిజర్వేషన్లపై

## కసరత్తు

- నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ
- ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు

**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను సిఫార్సు చేస్తూ డెడికేటెడ్ మిగతా2లో...

## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిం చారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపో యిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని ఆరోపించారు. బాలానగర్ పరిసరాల్లో సుమారు 9300 ఎకరాల భూకుంభకోణం జరుగుతోందని చెప్పారు. మిగతా2లో...

# అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నాని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.'మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

**● హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు**

**రాయపూర్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఏ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

# తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినేట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం


(మొదటి పేజీ తరువాయి)

బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములి చ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

**● ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా..?**

**● సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు. ఇప్పటికే మీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వల్ల 700 పైగా అన్నదాతలు ప్రాణాలు కోల్పోయారు. రుణమాఫీ కాక, రైతు భరోసా అందక, పంట బోనస్ ఇవ్వక పోవడంతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మేలుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, రైతు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

**● అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు**




**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

# హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

# భారీగా పెరిగిన యాదాద్రి ఆదాయం

**● కార్తీకంలో 20 లక్షల 52 వేల మంది దర్శనం**



**యాదాద్రి,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్తీక మాసం నేపథ్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భారీగగా భక్తులు దర్శించుకున్నారు. దేవాలయంలో భక్తుల రద్దీ ఎప్పటి లాగే భారీ స్థాయిలో నమోదైంది. ఈ మాసంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20 లక్షల 52 వేల దాటింది. భక్తుల సంఖ్య పెరగడంతో దేవాలయ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ కార్తీక మాసంలో యాదాద్రికి వచ్చిన మొత్తం ఆదాయం రూ.17 కోట్లు 62 లక్షలు 33 వేల 331. గతేడాది ఇదే కాలంలో వచ్చిన ఆదాయం రూ. 14 కోట్లు 30 లక్షలు 69 వేల 481. అంటే ఈసారి గతేడాదితో పోలిస్తే రూ. 3 కోట్లు 31 లక్షలు 63 వేల 850 అదనపు ఆదాయం స్వామివారి దేవాలయానికి వచ్చింది. అధిక భక్తులు, సేవలు, విరాళాలు, ప్రసాద అమ్మకాల కారణంగా ఆదాయం పెరిగిందని దేవస్థానం అధికారులు పేర్కొంటున్నారు. కార్తీక మాసంలో యాదాద్రి యాత్రకు భక్తుల విశ్వాసం, ఆసక్తి ఏ స్థాయిలో ఉందో ఈ సంఖ్యలు మరోసారి రుజువు చేస్తున్నాయి.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

**తిరుమల,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చా÷–లకెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

# పూర్తికాలం సిఎంగా సిద్దరామయ్యే...

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. సీఎం సిద్ధరామయ్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

# మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం ముగించింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

# దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# స్పోర్ట్స్ విజేతలకు సిఎం రేవంత్ అభినందనలు



**హైదరాబాద్,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్–2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్–2025లో రికార్డ్–బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు – 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

# అక్రిడియేషన్ కార్డు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి



**- జిల్లా అడిషనల్ కలెక్టరుకు వినతి పత్రం ఇచ్చిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**- జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించాలి**

**హనుమకొండ, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి .వి. రాజు గౌడ్, అంతడపుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. టిబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం రోజున హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే వర్కింగ్ జర్నలిస్టులు వృత్తిలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది జర్నలిస్టులు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన ఉండి ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వివిధ అభివృద్ధి పనులను కథనాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ జర్నలిస్టులు తమ వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తమ సమస్యలు, హక్కులను ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ స్థాయిలో పరిష్కరించాలని కోరారు. జిల్లాలో గత 20 ఏళ్ళు గా జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇవ్వలేదని కేవలం రెండు జర్నలిస్టు సొసైటీలకు ప్రభుత్వం భూమి కేటాయించిందని అది కూడా అన్యాక్రాంతం అవుతుందని దాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. అలాగే గత 20 ఏళ్లుగా ఏ సొసైటీలో లేని జర్నలిస్టులకు కూడా నివేశన స్థలాలు అందజేయాలని, ఈ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలైనా ఇంతవరకు వర్కింగ్ జర్నలిస్టులం దరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం శోచనీయమని ఇప్పటికైనా అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని జర్నలిస్టులపై దాడుల నియంత్రణకై జిల్లా స్థాయి కమిటీని నియమించి జర్నలిస్టులపై దాడులకు పాల్పడుతున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు దామర రాజేందర్, కోశాధికారి ఈసంపెల్లి రమేష్, సంయుక్త కార్యదర్శి ఈర్ల తిలక్, పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు గిరెడ్డి అనిల్ రెడ్డి, కార్యదర్శి దామెర వెంకటేష్, సంపత్ రెడ్డి, అంకేశ్వరపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు

**వరంగల్, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** బొల్లికుంటలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు -2025 అంశంపై గత వారం రోజులుగా అనేక కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారంఘనంగా ముగింపు పలికారు. ఈ సంధర్బంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డా. జి. కమల్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అంతర్జాతీయ వక్త, ప్రముఖ సినిమా నటుడు, 14 నంది అవార్డుల గ్రహీత కే. వి. ప్రదీప్, జాతీయ శబ్ద మిమిక్రీ నిపుణుడు మిమిక్రి శ్రీనివాస్, ప్రముఖ మనశాస్త్ర నిపుణుడు జి. శివ ప్రసాద్ వాగ్దేవి విద్యాసంస్థల డైరెక్టర్ సి. హెచ్. వాణి దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాణి దేవి మాట్లాడుతూ భారత ఔషధ



రంగం అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిందని, మంచి ఔషధ పరిజ్ఞానంతో పాటు టెక్నికల్ స్కిల్స్ కమ్యూనికేషన్స్ స్కిల్స్ ఉన్నప్పుడు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నతమైన ఉద్యోగాలను సాధించవచ్చని తెలిపారు. అలాగే కె.వి ప్రదీప్ విద్యార్థులకు మోటివేషన్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ పై ప్రేరణాత్మక ఉపన్యాసం అందించి, వ్యక్తిగత అభివృద్ధి, కమ్యూనికేషన్ ప్రాముఖ్యత, విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకునే మార్గాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించే విధానాలను ఆయన వివరించారు. అనంతరం శివప్రసాద్ విద్యార్థులకు సైకాలజీ మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ విద్య, కెరీర్, మరియు వ్యక్తిత్వ వికాసంలో సైకాలజీ పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. అదేవిధంగా, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీనివాస్ తన వినోదాత్మక మిమిక్రీ ప్రదర్శనతో విద్యార్థులను అలరించారు. ఆయన ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీ కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ డా. కే. శిరీష డా. టి రవిచంద్ర తోపాటు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి..

**● జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి.. ● వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూంలు ఇవ్వాలి.. ● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బీ. దయాసాగర్**



**వరంగల్, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువుపొడగించడంతో గత ఏడాదిన్నర కాలంగా స్టిక్కర్లతో నడుస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల మందికి అక్రిడిటేషన్ కార్డులున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాలు, అధికారిక కార్యక్రమాల్లో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 40 వేల హెల్కార్డులు ఉన్నాయని, వీటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు గౌరవించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ఇతర ఏ ఆసుపత్రులోనూ వీటితో చికిత్సను అందించడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్కారు జీవో ఇచ్చినప్పటికి అమల్లోకి రాలేదని, కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేయడం ద్వారా కలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని దేశాయిపేటలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన జర్నలిస్టులకు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్లు, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. ఇండ్లస్థలాల సమస్య ఏండ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ లోని వేయి మంది జర్నలిస్టులకు ఇండ్లస్థలాలను కేటాయించిందన్నారు. అందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. కానీ సుప్రీంకోర్టు తీర్పుతో సమస్య మళ్ళీ మొదటికొచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొత్త విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాస సౌకర్యం లేక అనేక ఇబ్బందులు, కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ దీర్ఘకాలికంగా పనిచేస్తున్నదన్నారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఏజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. జీవో నెంబర్ 239 ద్వారా ప్రభుత్వ గుర్తింపు పొందిందని, వేలాది జర్నలిస్టులు తమ సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్, కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు అనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, జిల్లా నాయకులు కొమ్ము రాజు, విజయ్ భాస్కర్ రెడ్డి, సధిరం కుమార్, కుంటమల్ల అరవింద్లు పాల్గొన్నారు.

# ఐకేపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభం

**● నర్సంపేట మార్కెట్ చైర్మన్ పి.శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు**

**ఖానాపూర్ నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని రాగంపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం సెంటర్ను నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రైతులు ఎవరు అధైర్య పడద్దని రైతులకు ఎటువంటి సమస్య వచ్చిన అండగా మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ హరిబాబు, మరియు మండల ముఖ్య నాయకులు జగన్ మోహన్ రెడ్డి, డిపిఎం దాసు ఏపీఎం రమాదేవి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, మహిళలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు మరియు రైతులు, హమాలీ సంఘంసభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బూటకపు ఎన్కౌంటర్లను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి

**● బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు**



**ములుగు జిల్లా, నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మార్చి 31 నాటికి మావోయిస్టులను అంతమొందిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహాయ మంత్రి బండి సంజయ్ పదేపదే ప్రకటిస్తూ అంతులేకుండా బూటకపు ఎన్కౌంటర్లు జరిపిస్తూ వందలాది మంది మావోయిస్టులను ఆదివాసీలను క్రూరంగా హతమార్చడాన్ని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు కేంద్ర ప్రభుత్వం అత్యంత కిరాతకంగా పాశవికంగా మావోయిస్టులపై చేస్తున్న మారణకాండను ప్రజాస్వామ్యవాదులు ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించాలన్నారు నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి అవినీతిని అంతమొందించటానికి దారిద్రాన్ని రూపుమాపడానికి ఆదివాసీల పేద ప్రజల సమస్యలు పరిశ్కరించడానికి కేంద్ర ప్రభుత్వం గడువు విధించగలదా అని ప్రశ్నించారు ప్రజా సమస్యలు ఆదివాసీల సమస్యలు పరిశ్కరించలేని కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేసేందుకే మావోయిస్టులను రూపుమాపేందుకు కంకణం కట్టుకున్నదన్నారు పౌర సమాజం స్పందించకుంటే ఫాసిస్టు విధానాలు ఇలానే కొనసాగి భవిష్యత్తులో ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలతో చర్చలకు సిద్ధమైన కేంద్ర ప్రభుత్వం ఈ దేశ పౌరులైన పేద ప్రజల సమస్యలపై నిస్వార్థంగా పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలకు ఎందుకు అంగీకరించడం లేదో చెప్పాలన్నారు ప్రజా సమస్యలు ఉన్నంతవరకు దోపిడీ ఉన్నంతవరకు పోరాటాలు కొనసాగుతూనే ఉంటాయనే విషయాన్ని పాలకులు గమనించాలన్నారు ఎన్ కౌంటర్లపై తక్షణమే సమగ్రమైన న్యాయవిచారణ జరపాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

# వరిపొలంలో ప్రధాన శాస్త్రవేత్తల క్షేత్ర ప్రదర్శన



**ఖానాపూర్ నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండలంలోని బుదరావుపేట రైతు వరి పంట పొలాల్లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా, వానకాలం 2025 లో ,రైతులకు ఉచితంగా, ప్రతి రెవెన్యూ గ్రామానికి , డబ్ల్యూజిఎల్ 44(సిద్ధి) వరి రకం పునాది విత్తనం, ఒక్కటి 10కిలోల సంచి చొప్పున, ఇద్దరు రైతులకు, మొత్తం 14 రెవెన్యూ గ్రామాలకు.28 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా, బుధరావుపేట గ్రామానికి చెందిన, రైతు చెడిపాక ఉపేందర్ వరి పొలంలో "క్షేత్ర ప్రదర్శన" నిర్వహించడం జరిగింది. డాక్టర్ వెంకట్ రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్, పంట కీటకాల విభాగం మాట్లాడుతూ, ఈ రకము 140 రోజుల నిడివి కలిగి ఉండి, ఉల్లికోడు, కాటుక తెగులును తట్టుకొని మేలైన దిగుబడి ఇస్తుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు, నర్సంపేట కే. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ వరి రకము చౌడును తట్టుకుంటుందని, ఎక్కువ ఎత్తు పెరగకుండా, పాదులు బలంగా ఉండి మొన్న తుఫాన్ కు కింద పడకుండా బలంగా ఉందని, సన్న రకం కాబట్టి అధిక దిగుబడి వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా వర్తిస్తుందని అన్నారు. అలాగే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం, నాణ్యమైన విత్తనం రైతు పొలంలో తయారుచేసుకొని తనతోపాటు గ్రామంలోని చాలామంది రైతులకు బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు అందజేయడం. కాబట్టి, సదరు రైతులందరూ, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో తెగుళ్ల విభాగపు శాస్త్రవేత్త రమ్య, వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్ ,మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ భోగ శ్రీనివాస్, ఏఈఓ లు అంకుశవలి, రాజ్కుమార్ , రైతులు లాల్ సాహెబ్, గిరగాని నర్సయ్య,చెడిపాక రామస్వామి, సోమ వెంకటరెడ్డి, నారగొని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలు



**తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం జన విజ్ఞాన వేదిక ( జె వి వి ) కాజీపేట మండల శాఖ ఆధ్వర్యంలో కడిపికొండ లోని విశ్వశాంతి ప్రాథమికోన్నత పాఠశాల వేదికగా చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయి పోటీలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఐటీ ( ని ట్ ) ప్రొఫెసర్ ప్రొఫెసర్ కాశీనాథ్ (నిట్) వరంగల్, కాజీపేట మండల విద్యాశాఖ అధికారి బండారి మనోజ్ కుమార్, జె వివి కాజీపేట మండల శాఖ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ , ప్రభుత్వ ఉన్నత పాఠశాల సోమిరెడ్డి స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పి సదానందం , ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు కాజీపేట స్కూల్ అసిస్టెంట్ అయిన మహేష్, జిల్లా పరిషత్ హై స్కూల్ మడికొండ ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ మాధవ రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని అతిథులు పేర్కొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీల ఫలితాలు (విజేతలు): 1. ప్రభుత్వ పాఠశాలల విభాగం (నాన్-రెసిడెన్షియల్): ప్రథమ స్థానం: జెడ్ పి హెచ్ ఎస్ కడిపికొండ, ద్వితీయ స్థానం: జడ్పీహెచ్ఎస్ మడికొండ, 2. రెసిడెన్షియల్ పాఠశాలల విభాగం: ప్రథమ స్థానం: టీజీస్వర్స్ వర్ధన్నపేట. మడికొండ, .3. ప్రైవేట్ పాఠశాలల విభాగం: ప్రథమ స్థానం: తేజస్వి పబ్లిక్ స్కూల్ హంటర్ రోడ్. ద్వితీయ స్థానంఏకాశీల హై స్కూల్ మడికొండతృతీయ స్థానంస్టేటస్ గాబ్రిల్స్ హై స్కూల్ ఫాతిమానగర్ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు అంకం శ్రీనివాస్, మహేష్ మరియు సదానందం లు పాల్గొన్నారు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**- సొసైటీ చైర్మన్ గుగులోత్ రామస్వామి నాయక్**

**- పాలకవర్గం సభ్యులు**





**ఖానాపూర్ నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఖానాపురం కార్యాలయ ఆవరణంలో హైకోర్టు తీర్పు ప్రకారం డీసీఓ ఆదేశాలనుసారం సొసైటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన గుగులోతు రామస్వామి నాయక్ మరియు పాలకవర్గ సభ్యులు, బాధ్యతలు స్వీకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీఈఓ ఆంజనేయులు, వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ వేములపల్లి సునీత నీలం సాంబయ్య బత్తిని భాగ్యమ్మ భూష బోయిన రాజు బుద్దె తిరుపతి సొంటి లక్ష్మయ్య జాడి అచ్యుతం అన్నంనేని రవీందర్రావు, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ప్రజా ప్రతినిధులు సంఘ సభ్యులు రైతులు సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ



**వెల్గటూర్,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలో శుక్రవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారముతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్దిదారులకు మండల మార్కెట్ కమిటీ వైస్ చర్మన్ గోళ్ళ తిరుపతి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఎం.పీ.టీ.సీ. అనుమాలా మంజుల శ్రీనివాస్, కార్యదర్శి అంజిత్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ గొల్ల సత్యం లబ్దిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులపై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి ,నవంబర్ 21 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రులను మినిస్టర్ క్వార్టర్స్ లో అభివృద్ధి పనులపై నిధులు మంజూరు చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కోరారు.తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలుసుకొని నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఉన్నటువంటి బస్టాండ్లను అభివృద్ధి చేయుటకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని అందుకు 1 కోటి 90 లక్షల రూపాయల పనులకి ప్రతిపాదన పెట్టడం జరిగిందని అన్నారు. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన మంత్రి మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలుసుకొని రైతుల సమస్యల పైన, పత్తి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలపై మంత్రి తో చర్చించడం జరిగిందని అన్నారు.నియోజకవర్గం లోని ఉన్నటువంటి యు పి ఎస్, మండల పరిషత్ పాఠశాలకు క్రీడాలకి కావలిసిన ఎక్విప్మెంట్ సుమారు కోటి 20 లక్షలు రూపాయలు విలువ చేసే ఎస్టిమేషన్ ప్రతిపాదన పెట్టడం జరిగిందని దానిపై సానుకూల స్పందించి మంత్రి మంజూరుకు హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. నిరంతరం నియోజకవర్గ ప్రజల సంక్షేమము అభివృద్ధి కొరకు నా వంతు బాధ్యతగా మంత్రులను కలిసి సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ తెలియజేశారు.

# ధనవంతుల పత్రికలు వర్సెస్ పేదల డిజిటల్ స్వరం

**- నిజం చెప్పాలంటే దమ్మున్నవి డిజిటల్ పత్రికలే!**

**- ఏడీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ల సంచలన వ్యాఖ్యలు.**

**- "ప్రజా సమస్యల పరిష్కారానికి డిజిటల్ మీడియానే కీలకం.**

**- ధనవంతుడికి పెద్ద పత్రికలు,చానళ్లు.**

**- పేదవాడి కోసం డిజిటల్ పత్రికలు, యూట్యూబ్ ఛానల్స్.**

**- సమస్యలు చెప్పేది సోషల్ మీడియా.**

**- పెద్దవారి భజనలు చేసేది.**

**- ప్రచారాలు చేసేది.ఆ పత్రికలు..చానల్స్**

**- ఆల్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్.**

**- అధ్యక్షుడు విజయ్ కుమార్ నారమళ్ళ.**

**కరీంనగర్,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతదేశంలో పత్రికా రంగాన్ని పట్టి పీడిస్తున్న ద్వంద్వ ప్రమాణాలపై ఆల్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ విజయ్ కుమార్ నారమళ్ల సంచలన వ్యాఖ్యలు చేశారు. సమాజంలో ఆర్థిక అంగబలం ఉన్నవారి భజన, ప్రచారానికే పెద్ద పత్రికలు, టీవీ ఛానెళ్లు పరిమితమవుతున్నాయని, నిజమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నది మాత్రం డిజిటల్ పత్రికలు, యూట్యూబ్ ఛానెళ్లేనని ఆయన స్పష్టం చేశారు."నిజం చెప్పాలంటే, దమ్మున్న పత్రికలు డిజిటల్ వే. బడా బాబుల అవినీతిని, అక్రమాలను నిర్భయంగా బయటపెట్టే శక్తి, ధైర్యం డిజిటల్ జర్నలిస్టులకే ఉంది." - విజయ్ కుమార్ నారమళ్ల **పెద్ద పత్రికల్లో నిజాయితీకి స్థానం లేదు** పెద్ద పత్రికల్లో పనిచేసే కొంతమంది నిజాయితీగల విలేకరులు ప్రజా సమస్యలపై వార్త రాసినా, యాజమాన్యాలు వాటిని ప్రచురించడం లేదని విజయ్ కుమార్ నారమళ్ల ఆవేదన వ్యక్తం చేశారు. బడా బాబులు తమ అవినీతి వార్తలు రాకుండా పత్రికా యాజమాన్యాలను సులువుగా 'మేనేజ్' చేస్తున్నారని ఆరోపించారు. దీనికి భిన్నంగా, చిన్న డిజిటల్ పత్రికలు నిజాన్ని నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తున్నాయని కొనియాడారు. బడా బాబుల అన్యాయాలను ఒక పత్రిక ప్రచురించకపోయినా, వందల సంఖ్యలో ఉన్న ఇతర డిజిటల్ పత్రికలు వాటిని కచ్చితంగా ప్రజల్లోకి తీసుకెళ్తాయని ఆయన పేర్కొన్నారు.**జీతాలు లేకుండా ప్రజల కోసం పోరాటం** గత దశాబ్దకాలంగా రాజకీయ, సామాజిక మార్పుల్లో డిజిటల్ మీడియా, సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తున్నాయని విజయ్ కుమార్ నారమళ్ల అన్నారు. డిజిటల్ జర్నలిస్టులు ఎలాంటి వేతనాలు ఆశించకుండా, సొంత ఖర్చులతో ప్రజల్లో తిరుగుతూ, వారి కష్టాలు తెలుసుకుంటూ, నిత్యం అందుబాటులో ఉంటూ, సమస్యలను అధికారులకు, ప్రభుత్వానికి వివరంగా చేరవేస్తున్నారని అభినందించారు.నిజాలు నిర్భయంగా రాసినందుకు బెదిరింపులు వచ్చినా భయపడకుండా అవినీతిని ఎండగడుతున్న డిజిటల్ పాత్రికేయులే అసలైన నాయకులు అని ఆయన కితాబిచ్చారు.రానున్నది డిజిటల్ యుగమే విలేఖరికి అక్రిడేషన్ కార్డు అవసరం లేదని, పేపర్ యజమానిచ్చే గుర్తింపు కార్డు కేవలం లైసెన్స్ లాంటిదేనని విజయ్ కుమార్ నారమళ్ల స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రపంచం పూర్తిగా డిజిటల్‌గా మారబోతోందని, ఇప్పటికే పేపర్ పత్రికలు చదివే వారి సంఖ్య



గణనీయంగా తగ్గిందని అన్నారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఎక్కడి నుంచైనా డిజిటల్ పేపర్ చదవవచ్చని, పెద్ద పత్రికలు కూడా తమ కంటెంట్‌ను డిజిటల్‌లోకి మారుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.చివరగా, డిజిటల్ పత్రికలు, యూట్యూబ్ వార్తా ఛానెల్స్‌లో పనిచేసే వారిని ఎవరైనా అవమానించినా, అసత్య ఆరోపణలు చేసినా... వారి నిజస్వరూపాన్ని, అక్రమాలను వరుస కథనాలతో బహిర్గతం చేస్తామని ఆల్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ నారమళ్ల ఒక ప్రకటనలో హెచ్చరించారు.

## తకియా కరీముల్లా షా సాహెబ్ స్మశాన వాటిక సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శిగా విక్రమ్ అహ్మద్ సిద్ధికి నియామకం





**కరీంనగర్ హుస్సైనిపుర,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** టకియా కరీముల్లా షా సాహెబ్ ముస్లిం మైనారిటీ స్మశాన వాటిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ సులేమాన్ తవక్కలి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఒక రూపాయి పథకంలో భాగంగా స్వర్గస్తులైన పేద ముస్లింల అంతిమ యాత్ర (ఆఖరీ సఫర్) నిర్వహణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించుటకు సంక్షేమ సంఘం పక్షాన ప్రచార కార్యదర్శిగా నగరంలోని హుస్సేనీపురకు చెందిన ఎం.ఏ ఇక్రమ్ అహ్మద్ సిద్ధిఖి (ఇక్రమ్ సికెందర్ )ని నియమిస్తూ నేడు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఇక్రమ్ అహ్మద్ సిద్ధిఖి కాపువాడకు చెందిన ముస్లిం స్మశాన వాటికలో అభివృద్ధి పనులు మరియు రూపాయికి అంత్యక్రియలు నిర్వహించుటకు సంబంధించిన ఇతర పనులను పర్యవేక్షించుట బాధ్యతలు చేపడతారని అధ్యక్షులు సయ్యద్ సులేమాన్ తవకలి పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యతను అప్పగించడం పట్ల ఇక్రమ్ అహ్మద్ సిద్ధికి గారు సంతోషం వ్యక్తం చేస్తూ నిజాయితీగా విధి నిర్వహణ చేపడుతానని ముస్లిం మైనారిటీ పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి సేవ చేయుటలో విజ్ఞత చూపుతానని తెలిపినారు.తనను నియమించిన తకియ కరీముల్లా షా సాహెబ్ స్మశాన వాటిక సంక్షేమ సంఘం సభ్యులకు అహ్మద్ సిద్ధికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గోడిశాల పాఠశాలలో ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ


**● విద్యార్థుల అభివృద్ధికి నైపుణ్యాలు పెంచుకోవాలి**

**● అకాడమిక్ మానిటరింగ్ అధికారి అశోక్ రెడ్డి**



**హుజురాబాద్/సైదాపూర్, నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** పోటీ ప్రపంచానికి అనుగుణంగా బోధన నైపుణ్యాలను పెంపొందించుకొని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (DAMO) కర్ర అశోక్ రెడ్డి ఉపాధ్యాయులను కోరారు.ఈ రోజు (శుక్రవారం) సైదాపూర్ మండలం, గోడిశాల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల నందు జరిగిన లిమూడవ కాంప్లెక్స్ మీటింగ్ (వృత్యంతర శిక్షణ)లిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల విద్యాధికారి (MEO) కట్ట రవీంద్ర చారి ఈ సమావేశానికి హాజరయ్యారు.కాంప్లెక్స్ మీటింగ్‌ను ఉద్దేశించి కర్ర అశోక్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన పద్ధతులను మెరుగుపరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎల్. సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నూతన విద్యా విధానాలు, బోధన నైపుణ్యాల పెంపుదలపై ఈ సందర్భంగా చర్చించారు.

## డివిజన్ - 43 టిన్ షెడ్లపై ఆర్టీఐ వివరాలు వెలుగులోకి - పారదర్శకతపై సందేహాలు



నగరపాలక సంస్థ కార్యాలయము , కరీంనగర్

ఫైలు నెం: A5 / 1837 /RTI/2025 తేది: 12/11/2025

విషయము :- కరీంనగర్ నగరపాలక సంస్థ - స్మార్ట్ సిటీ నిధులతో సివిల్ హాస్పిటల్ వెనుక భాగములో నిర్మించిన 126 టిన్ షెడ్ల విషయమై - సమాచార హక్కు చట్టం 2005 క్రింద సమాచారం కోరుట - గూర్చి.

సూచిక :- శ్రీ అన్నెమల్ల సురేష్ గారి దరఖాస్తు తేది: 18/09/2025.

***

పై విషయమును గల దానిపై శ్రీ అన్నెమల్ల సురేష్ గారు నగరపాలక సంస్థకు సమాచార హక్కు చట్టం 2005 క్రింద క్రింది వివరాలు కోరినారు.

| క్ర. సంఖ్య | ప్రశ్న | జవాబు |
|---|---|---|
| 1. | టిన్ షెడ్లు ఎన్ని సంవత్సరముల పాటు లీజు / కేటాయింపుగా ఇవ్వబడినవి? | 5 సంవత్సరాలు |
| 2. | ప్రతి షెడ్డు పై ఎంత కిరాయి నిర్ణయించబడింది మరియు వసూలు చేయబడుతుంది? | నెలకు ₹2360 |
| 3. | విద్యుత్ మీటర్లు ఎవరియొక్క పేరుపై ఉన్నాయి మరియు బిల్లులు ఎవరు చెల్లిస్తున్నారు? | ఇంజనీరింగ్ విభాగానికి పంపివ్వడం జరిగినది |
| 4. | షాపు కేటాయింపుదారులకు ట్రేడ్ లైసెన్స్ లు ఇవ్వబడినవా? లైసెన్స్ నంబర్ల జాబితా ఇవ్వగలరు. | ఇవ్వబడలేదు |

కావున తమరికి తెలియచేయనైనది.

పౌర సమాచార అధికారి, నగరపాలక సంస్థ, కరీంనగర్

శ్రీ అన్నెమల్ల సురేష్,
H.NO : 3-1-91,Savaran Street,
Karimnagar, Cell : 9393077144

**కరీంనగర్ టౌన్ నవంబర్ 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ సివిల్ హాస్పిటల్ వెనుక ఉన్న టిన్ షెడ్ల కేటాయింపులు మరియు వినియోగంపై కీలక ఆర్టీఐ వివరాలు వెలుగులోకి వచ్చాయి. సవరన్ వీధి డివిజన్-43 నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నెమల్ల సురేష్ (ఎంఐఎం నాయకుడు) ఈ రోజు పొందిన ఆర్టీఐ సమాధానం ఈ అంశంపై పలు ప్రశ్నలను రేకెత్తించింది.ఆర్టీఐలో వచ్చిన ముఖ్య వివరాలు: లీజు వ్యవధి: 5 సంవత్సరాలు, ప్రతి షెడ్‌కు నెలవారీ అద్దె: రూ 2360, విద్యుత్ మీటర్లు: వివరాలు అందించలేదని అధికారుల సమాధానం, ట్రేడ్ లైసెన్సులు: ఏ దుకాణానికీ జారీ కాలేదు, స్మార్ట్ సిటీ నిధులతో నిర్మాణం: 126 టిన్ షెడ్లు, కేటాయింపు: 120 దుకాణాలు ఇప్పటికే కేటాయింపు, ప్రమాదంలో పడుతున్న పారదర్శకత స్మార్ట్ సిటీ నిధులతో ప్రజా ప్రయోజనం కోసం నిర్మించిన ఈ టిన్ షెడ్ల నిర్వహణలో ప్రాథమిక పారదర్శకత లోపిస్తున్నట్లు ఆర్టీఐ సమాధానం సూచిస్తోంది.దుకాణాలు నడుస్తున్నప్పటికీ ట్రేడ్ లైసెన్సులు లేమి, విద్యుత్ వినియోగంపై మీటర్/బిల్లు వివరాలు అందుబాటులో లేకపోవడం, అద్దె వసూళ్లపై స్పష్టత లేకపోవడం ప్రజా ఆస్తుల నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.ప్రజల హక్కు - సమాచారం అందాలి: ప్రజా నిధులతో నిర్మించిన షెడ్లు ప్రజలకే చెందిన ఆస్తి కావడంతో, కేటాయింపులు, లబ్ధిదారులు, అద్దె వసూళ్లు వంటి సమాచారం పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో ఉండాలని స్థానికులు కూడా భావిస్తున్నారు.అన్నెమల్ల సురేష్ ఈ సందర్భంలో పేర్కొంటూ "ప్రజా ఆస్తిపై సమాచారం దాచడం సరైంది కాదు. ప్రజల హక్కు కోసం ఈ వివరాలను బయటపెడుతున్నామని," అన్నారు.

## టగ్ ఆఫ్ వార్ గేమ్‌లో విజేత కొత్త ప్రకాశ్ టీమ్...





**కరీంనగర్,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 3 న న్యాయవాదుల దినోత్సవ సందర్భంగా న్యాయవాదులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో స్థానిక ఎస్సార్ కళ్యాణ మండపం గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శివకుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు లుహాజరై టీంలను పరిచయం చేసుకున్నారు. టగ్ ఆఫ్ వార్ గేమ్ ఏడు టీమ్ లుగా ఏర్పడు పోటీలు నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్ లో కొత్త ప్రకాశ్ టీమ్ విజయం సాధించారు. పొచమళ్ళ యాదవ్ రన్నర్ గా నిలిచింది. విన్నర్ టీమ్ లో కొత్త ప్రకాశ్ కెప్టెన్, మాతంగి రవీందర్, బలుసుల శాంతి కుమార్, బోనగిరి చందు పటేల్, ముద్దసాని సంపత్, అవురగొండ రమేశ్, ఏనుగుల సంతోష్ కుమార్, తోట తిరుపతి, లై శెట్టి హరిక్రిష్ణ, జి మహేశ్ యాదవ్ లు ఉన్నారు. విజేత లకు డిసెంబర్ 3 న బహుమతులను జిల్లా న్యాయమూర్తుల చె బహుమతులు ప్రధానం చేస్తారని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ తెలిపారు. టగ్ ఆఫ్ వార్ పోటీల ఇన్చార్జి గా బెజ్జంకి శ్రీకాంత్ వ్యవహరించారు. బార్ సీనియర్ న్యాయవాదులు కుసుంబ కృష్ణ రావు, టి లక్ష్మణరావు, అవునూరి అశోక్ కుమార్, అర్జిత్ సింగ్, జూపల్లి సత్యనారాయణ రావు, ప్రదీప్ కుమార్ రాజ్ తదితరులు ఈ గేమ్ వీక్షించారు.

# బీసీ రిజర్వేషన్లు 42 శాతం కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే సమరమే..



**• బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**నర్సంపేట, నవంబర్ 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో బీసీ జెఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా సర్పంచ్ ఎన్నికలకు పోతే సమరమే అని బిసి జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహిస్తామని మరి ఇప్పుడు మాట మార్చి ఎన్నికలు నిర్వహించాలని ప్రకటించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర బీసీ జెఏసి పిలుపుమేరకు అష్టంగా ఆందోళన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమం ఉధృతం అవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశాన్ని నిర్వహించి బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా కాకుండా పార్టీ పరంగా 42 శాతం కేటాయించి సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిండం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పార్టీ గుర్తులు కూడా లేని సర్పంచ్ ఎన్నికలలో పార్టీ పరంగా 42 శాతం కేటాయిస్తమని ప్రభుత్వం ప్రకటించడాన్నీ బీసీ జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం బీసీలను మోసం చేస్తున్నట్లుగా భావిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాడాల్సిన కాంగ్రెస్ పోరాడకుండా వెనుకడుగు వేసిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ ల రిజర్వేషన్ల అమలు కోసం సిఎం నేతృత్వంలో అఖిల పక్షంతో ఢిల్లీకి వెళ్లాలని డిసెంబర్ ఒకటి నుండి జరిగే పార్లమెంటు సమావేశాలను వేదికగా చేసుకొని కాంగ్రెస్ పార్టీ కేంద్రం పై పోరాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించాలన్నారు. బీసీలకు అన్యాయం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు(కాంగ్రెస్, బిజెపి) ల మొండి వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి సూచన మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాలలో శాంతియుతంగా ధర్నాలు, రాస్తారోకో లతో పాటు తదితర నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేలా ఉద్యమించాలని సమస్త బిసి సమాజానికి వరంగల్ జిల్లా బీసీ జేఏసీ ఉద్యమ సమరానికి పిలుపునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా అధికార ప్రతినిధి మరుపల వీరస్వామి కురుమ, జిల్లా కార్యదర్శి నీల సుధాకర్ ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ బాలల దినోత్సవ వారోత్సవాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు

**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అతిథి గృహంలో ఉదయం 11 గంటలకు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల అవగాహన పై నిర్వహిస్తున్న ర్యాలీకి పట్టణంలోని ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా కోరుతున్నామని వైద్యురాలు నాగమణి ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల తారుమారు... ఊర్లో గందరగోళం..





**పేదవాడి సొంత ఇంటి కల కలేనా..?**

**సంబంధిత అధికారులపై చర్యలు తప్పవా..?**

**నర్సంపేట నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్ల పథకంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దందాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లబ్ధి పొందిన వారు అనర్హులు అని తేలితే నిర్మాణం మధ్యలోనే ఆపి బిల్లులు ఏమైనా పొంది ఉంటే నగదును రికవరీ చేయాలని అధికారులను ఆదేశించినప్పటికీ అవేమీ పట్టనట్లుగా ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి కొన్ని గ్రామాల్లో అధికారులే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అవకతవకలకు కారణమవుతున్నారని ప్రజల నుంచి వినిపిస్తున్న ఆరోపణలు. వివరాల్లోకి వెళితే.... ఖానాపురం మండల పరిధిలోగల అశోక్ నగర్ గ్రామపంచాయతీ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అధికారుల ఆధీనంలోనే అవకతవకలు జరుగుతున్నాయని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గ్రామంలో ఒక పేద కుటుంబానికి చెందిన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇల్లు లిస్టులో వస్తే వారిని పక్కన పెట్టి వారికి వచ్చిన ఇందిరమ్మ ఇల్లును మరొక వ్యక్తికి వచ్చినట్లుగా అధికారులే తారుమారు చేసి మరొక వ్యక్తికి సహకరించారని అలా సహకరించిన నకిలీ లబ్ధిదారుని ఇంటి నిర్మాణం బిల్లు వచ్చే స్థాయి వరకు చేరగా అసలైన లబ్ధిదారుల సెల్ ఫోన్ కి మెసేజ్లు వెళ్లడం ద్వారా అధికారుల భాగోతం బట్టబయలైందని వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా అధికారులే తారుమారు చేసి మామూళ్ల మత్తులో పేదవాడికి అన్యాయం చేయడమే కాకుండా ప్రభుత్వ ఆదేశాలను పక్కనపెట్టి వారి ఇష్టానుసారంగా నచ్చినవారికి ఇందిరమ్మ ఇళ్లను తారుమారు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. పేదవారు తమ సొంతింటి కల నెరవేర్చుకోవాలని ఎంతో ఆశగా ఎదురుచూసే ప్రతి పేదవారికి ఇలాంటి అధికారుల వల్ల నిరాశే మిగులుతున్నాయని ఇలా ఇంకా గ్రామంలో ఎంతోమంది వి కూడా మొదటి విడత లిస్టులో తారుమారు జరిగి ఉంటాయేమో అని ప్రజలు ఆందోళనకు గురి చెందుతున్నారు. అశోక్ నగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలపై మండల మరియు జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అవకాతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రగ్బీ ఆటలో రాణిస్తున్న కేజీబీవీ విద్యార్థినులు

**అండర్ 14, 17 రాష్ట్రస్థాయి గేమ్‌కు ఎంపికైన లాస్యశ్రీ, క్రితిక**

**అభినందించిన న్యూ లక్ష్మీపురం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు రగ్బీ ఆటలో తమ సత్తా చాటుతున్నారు. ఇటీవల ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన రగ్బీ ఆటలో న్యూ లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాల విద్యార్థులు అండర్ 14లో ఆరు లాస్యశ్రీ, అండర్ 17లో బాణోత్ క్రితిక తమ సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిరా మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన లాస్యశ్రీ, క్రితిక లను అభినందించారు. చదువులోనే కాదు ఆటల్లో కూడా రానుంచి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని, అలాగే తాను చదివిన కేజీబీవీ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా అదే పాఠశాలలో పిఈటిగా పనిచేస్తున్న పిల్లలమర్రి సునీత ఆటల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థినులను ఎంపికచేసి, ప్రోత్సహించి విద్యార్థినులలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి రగ్బీ ఆటకు తగిన ప్రాక్టీస్ చేయించి రాష్ట్రస్థాయి గేమ్ కు సెలెక్ట్ కావడానికి తనవంతు కృషిచేశారని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఇందిరా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయురాల్లు, సిబ్బంది, విద్యార్థినులు అభినందించారు.

# రెండేళ్లుగా మల్లంపల్లి మండలం కాగితాల మీదే - కాంగ్రెస్ వైఫల్యం ఘోరం



**: బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు,నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తైనప్పటికీ మల్లంపల్లి మండలం ఇప్పటికీ కాగితాల మీదే ఉన్నదని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తీవ్రంగా విమర్శించారు. మల్లంపల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, మండల అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వం మాజీ జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్ ఆకాంక్ష, స్థానిక ప్రజల డిమాండ్ మేరకు మండలాన్ని ఏర్పాటు చేసినా, రెండు సంవత్సరాలుగా నిర్మాణానికి సంబంధించిన పనులు ఏవీ పూర్తి కాలేదని అన్నారు. ఇప్పటికీ ఇన్‌చార్జ్ ఎమ్మార్వోతోనే మండలం కొనసాగుతుండగా, రిజిస్ట్రేషన్ ములుగులోనే చేయాల్సి వస్తోందని, పోలీస్ స్టేషన్ కూడా ఏర్పాటు కాలేదని మండిపడ్డారు.ప్రాథమిక సదుపాయాల విషయంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉందని, దేవ్‌నగర్–మల్లంపల్లి రెండు ఆరోగ్య కేంద్రాలే ఉండటంతో మహమ్మద్ గౌస్‌పల్లి వంటి గ్రామాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. వెంటనే అవసరమైన సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి, కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రపూరిత చర్యలు కొనసాగిస్తోందని, 42% రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అమలు చేయకముందే ఎన్నికలకు వస్తోందని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, జడ్పీ చైర్మన్ పదవిని జనరల్ సీటులో బీసీ నాయకుడు కుసుమ జగదీశ్‌కు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు.ములుగు జిల్లాలో గత రెండు ఏళ్లుగా చెప్పుకోదగ్గ ఒక్క అభివృద్ధి పనీ జరగలేదని లక్ష్మణ్ బాబు మండిపడి మాట్లాడారు. రామప్ప దేవాలయాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టింది, మెడికల్ కాలేజ్‌ను ములుగుకు తీసుకువచ్చింది, కనెక్టివిటీ రోడ్లు, పర్యాటక అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలిపారు. "పాము కాటుకు గురైన ఏడేళ్ల బాలుడికి యాంటీవెనం కూడా అందుబాటులో లేకపోవడం ఎంత దారుణం? మంత్రి ఏం చేస్తున్నారు?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్లు, మొబైల్ హెల్త్ సపోర్ట్ ఇప్పటికీ పనిచేస్తున్నాయన్న విషయాన్ని గుర్తుచేస్తూ ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు చీదర్ల సంతోష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ సర్పంచ్ చంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ముద్దు బిడ్డ నిఖత్

**• జరీన్ బంగారు పతకం సాధించింది.**



**హైదరాబాద్,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత సూపర్‌స్టార్ నిఖత్ జరీన్ 2025 వరల్డ్ బాక్సింగ్ కప్‌లో మహిళల 51 కేజీల విభాగంలో అద్భుతమైన నియంత్రణ, తీక్షణమైన కౌంటర్ పంచ్‌లు మరియు ఛాంపియన్ మనస్త త్వంతో బంగారు పతకం సాధించింది. ఈ విజయంతో నిఖత్ తన అద్భుత కెరీర్‌కు మరో ప్రధాన అంతర్జాతీయ టైటిల్‌ను జోడించుకుంది. ప్రపంచ వేదికపై భారతదేశం నుంచి అత్యంత నమ్మకమైన ప్రదర్శనకారిణిగా తన స్థానాన్ని మరింత బలపరచుకుంది.

# తొర్రూర్ ఆర్టీసీ డిపోలోని రాజధాని సూపర్ లగ్జరీ బస్సులో ఎమర్జెన్సీ డోర్లకు పెయింట్ వేయండి

**• ఎమర్జెన్సీ డోర్ల వద్ద రెడ్ లైట్ వెలిగేలా చూడాలంటున్నా ప్రయాణికులు.**




**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ మధ్యకాలంలో టిజి ఎస్ ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు బస్సులు కూడా తరచూ ప్రమాదాలకు గురి అవుతూనే ఉన్నాయి. ఈ మధ్యకాలంలో తొర్రూర్ టీజీఎస్ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు బస్సులోని కండక్టర్లు అవగాహన కల్పించే విధంగా ఎమర్జెన్సీ డోర్ ఎక్కడ ఉంది ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాన్ని తెలియపరిచారు. చాలా చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పలువురు ప్రయాణికులు నిర్ణయం తీసుకున్న అధికారులతో పాటు తెలియపరచిన కండక్టర్లకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు ఆర్టీసీ డిపో లో ఉన్న పల్లె వెలుగు బస్సులకు మాత్రమే ఎమర్జెన్సీ డోర్ వద్ద బయటి ప్రాంతంలో రెడ్ కలర్ మార్క్ తో సూచించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే రాజధాని బస్సు సూపర్ లగ్జరీ బస్సులకు కొన్ని ఎక్స్ప్రెస్ బస్సులకి ఎమర్జెన్సీ డోర్ ఎక్కడ ఉంది అనేది ఏర్పడకుండా ఉన్నదని వీటికి కూడా బయటి ప్రాంతంలో రెడ్ కలర్ మార్క్ చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు . ఇదే కాకుండా రాత్రి ప్రయాణంలో కొన్ని బస్సులలో ఎలాంటి లైట్లు వేయకుండా చీకటిగానే ఉంటుందని ప్రమాదం జరిగినప్పుడు ఎటు వెళ్ళాలి అర్థం కాకుండా ఉండే అవకాశం ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమర్జెన్సీ డోర్ ఉండే ప్రాంతంలో రెడ్ లైట్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ప్రయాణికులు. బస్సుల కండిషన్లపై విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లను పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ వివరణ కోరగా తొర్రూర్ డిపో మేనేజర్ డిఎం పద్మావతి,




ఎస్ టి ఐ రజిత, ఎంఎఫ్‌లు బస్సుల కండిషన్లు ఎప్పటికప్పుడు చెక్ చేసి ఇస్తున్నారని కొందరు. డ్రైవర్లు పేర్కొన్నారు. రహదారులు సరిగా లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.



## మహిళా భద్రత, సమానత్వం.. సమాజ అభివృద్ధికి బలమైన పునాది

● జర్నలిస్ట్ మనోర స్వామి



**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహిళ అనేది కేవలం కుటుంబానికి కాదు, సమాజానికి కూడా శక్తి. ఆ శక్తిని రక్షించడం, గౌరవించడం, ముందుకు నడపడం ప్రతి మనిషి బాధ్యత. కానీ ఇంకా చాలా ప్రాంతాల్లో మహిళలు వివక్ష, భద్రతా సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నారు. చట్టాలు ఉన్నా... అవగాహన లోపం, సామాజిక దురభిప్రాయాలు మహిళల అభివృద్ధికి అడ్డుగోడలు అవుతున్నాయి. భద్రత ఎందుకు అత్యవసరం?. మహిళ యొక్క భద్రత అనేది ఒక కుటుంబం, ఒక సమాజం, ఒక దేశం భద్రత. మహిళ భయపడే వాతావరణం ఉన్నప్పుడుఆమె విద్య, ఉద్యోగం, ప్రయాణం, వ్యక్తిగత అభివృద్ధి అన్నీ ఆగిపోతాయి. అందుకే ప్రజా ప్రదేశాల నుండి ఇంటి వరకూ మహిళలు ధైర్యంగా ఉండేలా చేయడం సమాజపు బాధ్యత. ప్రధాన సమస్యలు రోడ్లపై, బస్సుల్లో, విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు ఉద్యోగ స్థలాల్లో సమాన వేతనం లేకపోవడంకుటుంబంలోనే వివక్ష, అపహాస్యం హింస, దాడులు జరిగితే మౌనం లేదా భయం న్యాయం కోసం పోరాడే సమయంలో సామాజిక ఒత్తిడి ఇవి మహిళల వ్యక్తిగత స్వేచ్ఛను మాత్రమే కాకుండా, దేశ అభివృద్ధికి కూడా అడ్డంకులు. **సమానత్వం అభివృద్ధికి మొదటి అడుగు.** సమానత్వం అంటే మహిళను పురుషుడితో పోల్చడం కాదు అవకాశాలు, గౌరవం, నిర్ణయాధికారంలో సమాన స్థానం ఇవ్వడం.విద్యలో సమాన అవకాశాలు ఉద్యోగాల్లో సమాన వేతనం నాయకత్వ స్థాయిల్లో మహిళల భాగస్వామ్యం ఇంటి నిర్ణయాల్లో మహిళ మాటకు విలువఇవి అందించినప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది. **మన సమాజం చేయాల్సిందేమిటి?** చిన్నప్పటి నుంచే అబ్బాయిల్లో గౌరవం, మహిళలపై సమాన దృష్టి పెంచడంప్రజా ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, హెల్ప్‌లైన్ స్పందన మెరుగుపర్చడంపాఠశాలలు, కాలేజీలు, కంపెనీల్లో లైంగిక వేధింపులపై స్పష్టమైన విధానాలుదాడులు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయడంలో సహాయంమహిళలు ధైర్యంగా ముందుకు రావడానికి ప్రోత్సాహంమీడియాలో స్త్రీలను అవమానించే కంటెంట్‌కు వ్యతిరేకంగా నిలబడటంమహిళ భద్రత అంటే కేవలం పోలీసులు చూసుకోవాల్సిన విషయం కాదు.అది మన మనసుల్లో ప్రారంభమయ్యే బాధ్యత.మహిళకి గౌరవం కలిగిన చోటే సంస్కృతి ఉంటుంది.మహిళకు భద్రత ఉన్నప్పుడు మాత్రమే దేశం ముందుకు నడుస్తుంది.మహిళ శక్తి .. సమాజ శక్తి. ఆమె ఎదిగితే... సమాజం, దేశం కలిసి ఎదుగుతాయి.

## ఘనంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

**అయ్యప్ప స్వామి దీవెనలు మనందరిపై ఉండాలి: మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు**




**తల్లాడ, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామములో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం శుక్రవారం స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి దీవెనలు మనందరిపై నిండుగా ఉండాలని ఆయన భగవంతుని వేడుకున్నారు. అనంతర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దొడ్డ నరేష్ గురు స్వామి,లింగం స్టాలిన్ స్వామి,మారెళ్ళ వెంకటేశ్వర్లు స్వామి, రాయల నరసింహారావు స్వామి,చీకటి నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులతోనే హక్కుల సాధన

**మతం పేరుతో ప్రజల మధ్య విభజన**

**జిల్లాకు చేరిన సిపిఐ ప్రచార జాతా**

**జిల్లా సరిహద్దుల్లో ఘన స్వాగతం**









**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కమ్యూనిస్టులతోనే అనేక హక్కులు సాధించబడ్డాయని భూ పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ సహా అనేక చారిత్రాత్మక ఘట్టాలకు కమ్యూనిస్టుల పోరాటమే కారణమని శాసనమండలి సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. వందేళ్ల సుదీర్ఘ పోరాటంలో సామ్రాజ్యవాదానికి స్వాతంత్ర్య అనంతరం తెలంగాణ రాచరికానికి వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు పార్టీకే ఉందని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో బయలుదేరిన సిపిఐ శతాబ్ది ఉత్సవ ర్యాలీ శుక్రవారం ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దు పైనంపల్లి వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కర్నాటి భానుప్రసాద్, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, ఏనుగు గాంధీ, కూచిపూడి రవి తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. జాతాకు నేతృత్వం వహిస్తున్న నెల్లికంటి సత్యం. బాలనర్సింహా, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులకు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వి.వెంకటాయపాలెం, కొణిజర్ల, వైరా, ఏన్కూరు ద్వారా పయనించి జాతా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశించింది. నేలకొండపల్లిలో ఖమ్మం తొలి శాసన సభ్యుడు కర్నాటి కృష్ణయ్య స్మారక స్తూపానికి సిపిఐ నేతలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడ పార్టీ పతాకాన్ని ఎం. బాలనర్సింహా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో బాగం హేమంతరావు నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాలమల్లేష్ తదితరులు ప్రసంగించారు. సిపిఐ నేతలు మాట్లాడుతూ జాగీర్దార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడి సమాజ చైతన్యానికి కృషి చేసిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. అనేక మంది యోధుల అనన్య త్యాగాలతో ఈ జెండా ఎరుపెక్కిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఈ సందర్భంగా సిపిఐ నేతలు తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ డిసెంబర్ 26న ఖమ్మంలో జరగనుందని పోరాటాల పురిటిగడ్డ ఖమ్మంలో జరిగే ఈసభ భవిష్యత్తు కమ్యూనిస్టుల ఉద్యమానికి స్ఫూర్తిగా నిలవనుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాలు, పెరుగుతున్న మతోన్మాదం, ఆర్థిక అంతరాలు, రాజ్యహింస వీటన్నింటికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రజల మధ్య విభజనరేఖ తీసుకువచ్చి లబ్ధి పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇటువంటి దశలో కమ్యూనిస్టుల అవసరం మరింత పెరుగుతుందని ఆయన తెలిపారు. వందేళ్ల చరిత్రను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ముదిగొండలో అంబేద్కర్ విగ్రహానికి, ముదిగొండ భూ పోరాట అమరుల స్తూపానికి, ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలోని సిపిఐ అగ్రనేత నల్లమల గిరిప్రసాద్ స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దారి పొడవునా సిపిఐ పతాకాలను ఆవిష్కరిస్తూ జాతా ముందుకు సాగింది. ఈ జాతాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా, మహ్మద్ సలాం, బిజి క్లైమెంట్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, పలువురు జిల్లా కౌన్సిల్ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, ఎం. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేయాలి

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి**

**- రఘునాధపాలెం మండలం వివి పాలెంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**










**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రివర్యులు, శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# గ్రామపంచాయతీ ఇలా!.



**అందులోకి వెళ్లడం ఎలా?**

**కొత్త సర్పంచ్‌కి ఈ రహదారి మార్గం ద్వారానే స్వాగతిస్తా అంటున్న తండావాసులు?.**

**తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 21(పీసీడబ్ల్యు న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కసరస్తు చేస్తూనే ఉంది. గ్రామ సర్పంచులు లేక సర్పంచి కార్యాలయాలు గ్రామాలలో బూజు పట్టే విధంగా తయారవుతున్నాయి. కొన్ని సర్పంచి కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు మొలచి రహదారి ఎటు అనేది కూడా ఏర్పడకుండా తయారవుతున్నాయి?. గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలు అయిన తర్వాత గెలుపొందిన సర్పంచులకు తలకు మించిన భారంల సమస్యలు మూటగట్టి ఉంచారు గ్రామస్తులు?. ప్రస్తుతం మనం చూస్తున్న ఈ గ్రామపంచాయతీ సంవత్సర కాలం క్రితం నిర్మించబడినప్పటికీ కార్యాలయంలోకి ఎటు వెళ్లే దారి లేక బురదమయంగా ఉన్న కాలినడకని కార్యదర్శి మరియు కారోబార్, గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూ కార్యాలయంలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రహదారి వెంట పాములు, తేల్లు దర్శనం ఇష్టమే ఉంటాయట. వర్షం పడితే చెప్పులు చేత పట్టుకొని గ్రామపంచాయతీలోకి వెళ్లాల్సి వస్తుందని ఆ గ్రామ తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లేందుకు డోజరు లేదా జెసిబి తో రహదారులు ఏర్పాటు చేయాలని ఎల్ బి తండా వాసులు అధికారులను కోరుతున్నారు. ప్రస్తుతం ఈ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి లలిత ఉన్నప్పటికీ వారు కూడా ఇదే మార్గం ద్వారా వెళ్తున్నారని గ్రామస్తులు అన్నారు. కార్యాలయంలో ఉన్న గ్రామ కారోబార్ నెహ్రూను పీసీ డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి వివరణ కోరగా ఎల్ బి తండాలో మొత్తం 126 గృహాలు ఉన్నాయని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రభుత్వ భూమిలో ఆర్ జి ఎస్ ఏ నిధులతో గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అందులోకవచ్చేందుకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయలేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికలు అనంతరం నూతన కార్యాలయానికి నూతన సర్పంచులు ఇదే రహదారి గుండా ఆహ్వానం పలుకుతారని తండావాసులు అనడం విశేషం. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని ఎల్ బి తండా గిరిజనుల పరిస్థితి ఇలా ఉందని గ్రామస్తులు అంటున్నారు?. ఇప్పటికైనా అధికారులు కార్యాలయానికి వెళ్లేందుకు రహదారిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# రామారావును హత్యచేసిన నిందుతులను తక్షణమే అరెస్టు చెయ్యాలి

- నిందుతులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి
- సిపికి అఖిల పక్ష పార్టీల నాయకుల వినతిపత్రం



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని రామారావుని తెల్లవారు జామున పాతర్లపాడు గ్రామంలోనే హత్య చేశారు. రామారావును హత్య చేసిన వ్యక్తులను తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు శుక్రవారం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. అదేగ్రామానికి చెందిన వ్యక్తులు బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వర్రావు, కంద్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రామారావును అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి అతి కిరాతకంగా నరికి చంపినారని, రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసినారన్నారు. రామారావు బ్రతికి ఉంటే సిపిఎం పార్టీని ఓడించడం సాధ్యంకాదని, రాజకీయకక్ష్యతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్రపన్ని అత్యంత్య కిరాతకంగా రామారావుని హత్య చేసినారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. రామారావు హత్య జరిగి ఇప్పటికి 21 రోజులు పూర్తయింది. రామారావు భార్య స్వరాజ్యం హత్య చేసిన వారిని నేను స్వయంగా చూశాను, అని వారి పేర్లు చెప్పి పిటీషన్ ఇచ్చినా ఇంతవరకు వారిని అరెస్టు చేయలేదు. ఇది ఆందోళన కల్గించే విషయం. రామారావు నిస్వార్ధ ప్రజానాయకుడు. ఆ గ్రామంలో ఏకగ్రీవ సర్పంచ్ గా రెండు సార్లు చేశాడు. వారి సతీమణి ఒకసారి సర్పంచ్ చేసింది. వారు పేదలకు తమ స్వంత భూమిని, ఇండ్ల స్థలాలకు పంచిన చరిత్ర ఉంది. సిపిఎం జిల్లా మరియు రాష్ట్ర నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సుమారు 50 సం.ల పాటు పార్టీలో పని చేశారు. అనేక ఉద్యమాలు పేదలు, రైతుల పక్షాన నిర్వహించారు. గత కొంతకాలంగా స్వగ్రామంలో ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటు పడుతున్నారు. హంతకులను, కుట్రకు పాల్పడిన వారిని అరెస్టుచేసి, చట్టరిత్యా తగిన చర్యలు తీసుకొనవల్సిందిగా కోరారు. శుక్రవారం సిపిని కలిసిన అఖిలపక్ష పార్టీల ప్రతినిధులు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఎమ్మెల్సీ, సండ్ర వెంకట వీరయ్య ఎక్స్ ఎమ్మెల్యే, సత్తుపల్లి, పోతినేని సుదర్శన్ రావు, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జమ్ముల జితేందర్ రెడ్డి సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు, కోలా లక్ష్మీనారాయణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వాళ్లతో పాటు కలిసిన బృందం, వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై. విక్రమ్ తదితరులు ఉన్నారు.

# నేనున్నాను... అధైర్యపడవద్దు

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ సుడిగాలి పర్యటన**

**- పలువురిని పరామర్శించి ధైర్యం చెప్పిన మట్టా దయానంద్**







**సత్తుపల్లి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సుడిగాలి పర్యటన చేసి పలువురికి ధైర్యం చెప్పారు. సత్తుపల్లి మారుతి సుజికి షోరూంలో నూతన మోడల్ విక్టరిస్ కార్ ను శుక్రవారం ప్రారంభించి మేనేజర్ నిమ్మగడ్డ శ్రీనివాసరావుకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో హనుమాన్ నగర్, వార్డ్ నెంబర్ 5 లో చంద్రగిరి కృష్ణమాచారి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం హనుమాన్ నగర్ లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రావుల రాజిబాబు అత్త నరకుల్ల కస్తూరి అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించారు. సత్తుపల్లి పట్టణం, కల్పతర్ రోడ్ లో వెలిసాల వెంకటాచారి అనారోగ్యం కారణంగా వారిని పరామర్శించటం జరిగింది. వెంగలరావు కాలనీ రోడ్ నెంబర్ 13 లో భీమిరెడ్డి కృష్ణ రెడ్డి అనారోగ్యం కారణంగా వారిని పరామర్శించటం జరిగింది. స్నేహ స్కూల్ రోడ్ లో హెల్త్ అసిస్టెంట్ నాగరాజు సతీమణి కల్పనా ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించినారు. సత్తుపల్లి పట్టణం వెంగలరావు కాలనీ రోడ్ లో షేక్ హుస్సేన్ పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.సత్తుపల్లి పట్టణంలో పలు వార్డుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న అందరిని వారి వారి నివాసాలలో కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని ప్రతి ఒక్కరిని పరామర్శించి నేనున్నానని ధైర్యం చెప్పారు. మేరిశెట్టి వారి పాలెంలో మందపాటి ప్రసాద్ రెడ్డి, పాములపాటి కృష్ణవేణి ఇటీవల కాలంలో గుండెకు సంబంధించిన శాస్త్ర చికిత్సలు జరగడంతో వారి నివాసంలో వారిని కలుసుకొని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, కంటే నాగలక్ష్మి అప్పారావు, గఫార్ సీనియర్ నాయకులు కమల్ పాషా, ఐ శ్రీను, భాస్కర్, మానుకోట ప్రసాద్, సన్నీ, వలి, రాంబాబు, జమలయ్య, ఇనూస్, పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ఎస్యుఐ నాయకులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ పరీక్షలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి





**బెటాలియన్ అదనపు కమాండెంట్ అంజయ్య**

**సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు**

**చెకుముకి విజేతలకు బహుమతులు**

**సత్తుపల్లి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విద్యార్థులలో గల సహజ ప్రతిభను, నైపుణ్యాలను, సామర్థ్యాలను అంచనా వేయడం ద్వారా వారిని ప్రోత్సహించడానికి ప్రతిభ పరీక్షలు దోహదపడతాయని 15వ బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు.'జన విజ్ఞాన వేదిక' ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షలో విజేతలకు వారు ప్రధాన అతిథులుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో గల మూఢనమ్మకాలను రూపుమాపడానికి 'జన విజ్ఞాన వేదిక' చేస్తున్న కృషిని అభినందించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలంలో పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన మొత్తం 20 పాఠశాలలకు చెందిన బృందాలు ఈ పోటీలో పాల్గొన్నాయి. **విజేతలు వీరే....** విజేతలుగా నిలిచిన వారిలో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో వాణి విద్యాలయం, టాలెంట్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో జెడ్పిహెచ్ఎస్ బాలికల (అయ్యగారిపేట ) పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ సత్తుపల్లి పాఠశాల. జిహెచ్ఎస్ అయ్యగారిపేట పాఠశాల, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టిఎస్ఆర్ఎస్ సత్తుపల్లి బాయ్స్ ప్రథమస్థానం పొందినారు. అదనపు కమాండెంట్ అంజయ్య, ఎంఇఓ రాజేశ్వరరావు, జేవీవీ రాష్ట్ర బాధ్యులు ఎల్.వి రెడ్డి, టి. ప్రసాద్, సత్తుపల్లి మండల బాధ్యులు కె.వెంకటేష్, జె. మురళి మోహన్, కాకతీయ కళాశాల యాజమాన్యం మధు, విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కరీంనగర్ మార్కెట్ యార్డ్ నిర్మాణంలో భారీ అవకతవకలు

- **రూ. 87 లక్షల బిల్లు నిలుపుదల, విజిలెన్స్ విచారణకు సిఫారసు**



**కరీంనగర్,నవంబర్21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ (MCK) పరిధిలోని కిసాన్ నగర్ మార్కెట్ యార్డ్‌లో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ అండ్ నాన్-వెజిటబుల్ మార్కెట్ పనుల నిర్వహణలో భారీ అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. సుమారు రూ. 5.8 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులు కొంత భాగం పూర్తయిన తర్వాత గతకొంతకాలంగా నిలిచిపోవడంపై MCK చేపట్టిన అంతర్గత విచారణలో కీలక లోపాలు బయటపడ్డాయి.అంతర్గత విచారణలో కీలకం: మెజర్‌మెంట్ బుక్ మాయం ప్రాజెక్టుకు సంబంధించిన తొలి దశ పనులకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన పత్రం, మెజర్‌మెంట్ బుక్ (MB No. 152/MCK%/2021-22) కనిపించకుండా పోయినట్లు అధికారులు గుర్తించారు. నిర్మాణంలో పూర్తి చేసిన పనిని, అందుకు చెల్లించాల్సిన మొత్తాన్ని ధృవీకరించే ఈ కీలకమైన రికార్డు మాయం కావడంపై అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ నేపథ్యంలో, మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (SE MCK) కింది విధంగా కఠిన చర్యలు తీసుకుంటూ అధికారిక ప్రకటన విడుదల చేశారు: నిధులు నిలుపుదల: కనిపించకుండా పోయిన మెజర్‌మెంట్ బుక్‌లో గల వివరాలు ధృవీకరించే వరకు, సదరు కాంట్రాక్టు పనికి సంబంధించిన రూ. 87,78,242/- (ఎనభై ఏడు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల నలభై రెండు రూపాయలు) మొత్తాన్ని తక్షణమే తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించారు. బాధ్యులపై చర్యలు: కనిపించకుండా పోయిన మెజర్‌మెంట్ బుక్‌ను కనుగొనేందుకు పూర్తి స్థాయి విచారణ చేపట్టి, ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన సిబ్బందిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని MCK ప్రకటించింది. విజిలెన్స్ విచారణకు సిఫారసు: ఈ మొత్తం వ్యవహారం యొక్క లోతుపాతులు తెలుసుకోవడానికి, పూర్తి పారదర్శక విచారణ నిమిత్తం ఈ కేసును విజిలెన్స్ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారికి సిఫారసు చేయడం జరిగింది. స్పష్టమైన ఆదేశాలు: భవిష్యత్తులో మెజర్‌మెంట్ బుక్స్, రికార్డులు, బిల్లులు వంటి ముఖ్య పత్రాలు సురక్షితంగా నిర్వహించేందుకు ఇంజనీరింగ్ సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేయాలని నిర్ణయించారు. కార్పొరేటర్ లేఖల తర్వాతే కదలిక కాగా, ఈ మార్కెట్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, నాణ్యత లోపాలపై గతంలోనే 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ లత మున్సిపల్ కమిషనర్ మరియు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లేఖలు రాయడం జరిగింది. కార్పొరేటర్ ఫిర్యాదుల నేపథ్యంలోనే ఈ అంతర్గత విచారణ వేగవంతం కావడం మరియు కీలక అవకతవకలు వెలుగు చూడటం చర్చనీయాంశంగా మారింది. ప్రజోపయోగకరమైన మార్కెట్ నిర్మాణంలో అంచనా వ్యయంలోని కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన కీలక పత్రం మాయం కావడం వెనుక కారణాలపై విజిలెన్స్ విచారణలో పూర్తి నిజాలు వెలుగు చూస్తాయని కరీంనగర్ ప్రజలు ఆశిస్తున్నారు.

# ఎంపీ చొరవతో సీతంపేట మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి

**రైల్వే జీఎంకు ఎంపీ చేసిన విజ్ఞప్తితో నిర్మించిన రైల్వే శాఖ**

**పంటచేలకు వెళ్లే దారి కష్టాన్ని తీర్చారంటూ.. పార్లమెంట్ సభ్యులు**

**రామసహాయంకు కృతజ్ఞతలు తెలిపిన స్థానిక రైతులు**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి చొరవతో చింతకాని మండలంలో రైల్వే గేట్ (ఎల్ సీ నంబర్ 112) నుంచి సీతంపేట ఎన్నెస్పీ మేజర్ కాల్వ వరకు.. 900 మీటర్ల మేరకు సీసీ రోడ్డును రైల్వే శాఖ పూర్తి చేసింది. నాగులవంచ, పాతర్లపాడు గ్రామాల రైతులు కాజీపేట- విజయవాడ మూడో రైల్వే లైన్ కోసం తమ వ్యవసాయ భూములు ఇచ్చారని, ఈ లైన్ తర్వాత వారి పంట పొలాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బంది పడుతున్నారని ఎంపీ గతంలో రైల్వే జీఎం దృష్టికి తీసుకెళ్లారు. సిసి రోడ్డు నిర్మించాల్సిందిగా సూచించారు. దీంతో స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ రైల్వే శాఖ నిధులతో మూసేసిన రైల్వే గేట్ నుంచి సీతంపేట ఎన్ఎస్పి మేజర్ కాల్వ వరకు సీసీ రోడ్డు పూర్తి చేయించారు. ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. రోడ్డు సౌకర్యం కల్పించడం పట్ల స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు అడపా వెంకట రామ నరసయ్య, రైతులు, స్థానికులు నెల్లూరి రమేష్, వంకాయలపాటి వెంకటరమణ, ఎల్లంపల్లి నాగేశ్వరరావు, అమరబోయిన బసవయ్య, కొల్లా సైదులు, తోట వెంకటరావు, మోరంపూడి బాబు, వేటుకూరి నాగేశ్వరరావు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎంపీ రఘురాం రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్షరాలతోవ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామాజిక చైతన్యం, బాధ్యతాభావం, ప్రస్తుత సమాజంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో 'అక్షరాల తోవ' సాహిత్య సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ఖమ్మం ఆక్స్‌ఫర్డ్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. 'విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సోషల్ మీడియా సద్వినియోగం, దుష్ప్రభావాలపై చక్కగా విశ్లేషించారు. ఈ పోటీలో విజేతలుగా పదో తరగతి విద్యార్థులు బి.దివ్య, షేక్ ఉజ్వానా, నిషిత, తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎస్.నిస్విత, ఎన్.షర్మిలా ఠాగూర్ నిలిచారు. విజేతలకు పాఠశాల కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. జనవరి 2026లో జరిగే అక్షరాల తోవ 8వ వార్షికోత్సవ సభలో ఈ విజేతలను సన్మానించనున్నట్లు నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎస్డీ. హాబీబ్, బి. ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు.

# విజయం సాధించిన వారికి సన్మానం





### చాంబర్ ఆఫ్ కామర్స్ జాయింట్ సెక్రెటరీ బాదే రవి

### తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కేతినేని హరీష్ నాయకత్వంలో సత్కారం, స్వీట్ల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో మెయిన్ ప్యానల్ జాయింట్ సెక్రెటరీ బాదే రవి, కార్యవర్గసభ్యులు వూట్ల రామనాదం, వంగవీటి హరీష్, దిగుమతి కార్యవర్గ సభ్యులు కందిబండ నరసింహారావు, 35వ డివిజన్ అధ్యక్షులు, సిరికొండ వెంకటేశ్వర్ రావు 46వ డివిజన్ కార్యదర్శి, తెలుగుదేశం నాయకులు, ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో గెలిచినందుకు తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కేతినేని హరీష్ నాయకత్వంలో పార్టీ కార్యాలయంలో సాలువతో సత్కరించటం జరిగింది. సంతోషంగా మిఠాయిలు పంచుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్ రావు, తెలుగుదేశం నాయకులు వనమా వాసు, చింతనిపు నాగేశ్వరావు, తన్నేటి ప్రుధ్వి, మద్దినేని శ్రీనివాస్, యస్ .వి. రమణ, తాళ్ళూరి నారయణ, పేరాసాని సురేష్, రాంపురి నాగేశ్వరావు, బాణోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 23న 'రాజాసాబ్' ఫస్ట్ సింగిల్..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ది రాజా సాబ్' సినిమా నుంచి కీలక అప్డేట్ వచ్చేసింది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. ఈ ఫస్ట్ సింగిల్‌ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారుఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. "విజిల్స్ వేయించే ట్రీట్ తీసుకువస్తున్నాం... 'రెబెల్ సాబ్' గీతం ఈ నెల 23న వస్తోంది" అంటూ చేసిన ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో, ప్రభాస్ సినిమాకు ఆయన ఇచ్చే మ్యూజిక్ ఎలా ఉంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. మొదటి పాట విడుదలతో సినిమా ప్రమోషన్లు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్ఎంసీ నోటీసులు




హైదరాబాద్‌లోని ప్రముఖ సినీ నిర్మాణ సంస్థలైన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు కొరడా ఝుళిపించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపులో భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్టు గుర్తించి, రెండు స్టూడియోలకు నోటీసులు జారీ చేశారు. ఏళ్లుగా వ్యాపార విస్తీర్ణాన్ని ఉద్దేశపూర్వకంగా తక్కువగా చూపిస్తూ, బల్దియాకు చెల్లించాల్సిన ఫీజులో కోత విధిస్తున్నట్టు అధికారులు తేల్చారు.బల్దియా సర్కిల్-18 అధికారులు ఇటీవల జరిపిన తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అధికారిక లెక్కల ప్రకారం, అన్నపూర్ణ స్టూడియో ఏటా రూ. 11.52 లక్షల ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ. 49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తేలింది. అదేవిధంగా, రామానాయుడు స్టూడియోస్ చెల్లించాల్సిన రూ. 1.92 లక్షలకు బదులుగా కేవలం రూ. 1,900 మాత్రమే చెల్లిస్తున్నట్టు అధికారులు నిర్ధారించారు.ఈ రెండు స్టూడియోలు తమ వ్యాపార విస్తీర్ణాన్ని వాస్తవం కంటే చాలా తక్కువగా చూపడం వల్లే ఫీజులో ఇంత భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు వివరించారు. ఈ పన్ను ఎగవేతను తీవ్రంగా పరిగణించిన జీహెచ్ఎంసీ... బకాయిపడ్డ పూర్తి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ఆదేశిస్తూ నోటీసులు పంపింది. వాస్తవ విస్తీర్ణం ఆధారంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకోవాలని కూడా స్పష్టం చేసింది.

# వేశ్య పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఇదే: బిందు



మొదట వద్దనుకున్నా, కథ విన్నాక నిర్ణయం మార్చుకున్నానని వెల్లడి

'అవకాయ బిర్యానీ' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, ఆ తర్వాత బిగ్‌బాస్ విన్నర్‌గా నిలిచి మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి బిందు మాధవి, తన తదుపరి చిత్రంలో ఓ సవాలుతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఆమె నటిస్తున్న 'దండోరా' సినిమాలో వేశ్య పాత్రను పోషిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ పాత్రను అంగీకరించడానికి గల కారణాలను వెల్లడించారు.

మురళీకాంత్ దర్శకత్వంలో, లైక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో, పాత ఆచారాలు, హాస్యం, భావోద్వేగాల కలబోతగా 'దండోరా' తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ పాత్ర గురించి బిందు మాధవి మాట్లాడుతూ.. "దర్శకుడు కథ చెప్పడానికి వచ్చినప్పుడు, సినిమా అప్పటికే సగం పూర్తయిందని చెప్పారు. దాంతో నా పాత్ర చిన్నదేమో అని మొదట వద్దనుకున్నాను. కానీ కథ విన్న తర్వాత నా ఆలోచన పూర్తిగా మారిపోయింది. నా పాత్ర ఎంట్రీతోనే సినిమా మొత్తం మలుపు తిరుగుతుందని అర్థమైంది. కథలో అంతటి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో వెంటనే అంగీకరించాను. ఆ క్షణంలోనే ఈ పాత్ర నాదే అని ఫిక్స్ అయ్యాను" అని వివరించారు. సాధారణంగా ఇలాంటి పాత్రలు చేయడానికి చాలా ధైర్యం కావాలని, అయితే కథలో ఉన్న బలం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని బిందు మాధవి స్పష్టం చేశారు.

# ఏలియన్ వలలో చిక్కిన తమన్నా..



తనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది. ఇప్పుడు ఏలియన్ వల నుంచి విడిపించడం ఎలా?.. ఇదిగో ఇక్కడ తమన్నా ఫ్యాషన్ సెన్స్ చూశాక, యూత్ ఫీలింగ్ ఇది. ప్రయోగాలు చేయనిదే కొత్తదనం సాధ్యపడదు. ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు అంతూ దరీ లేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. తాజాగా తమన్నా ఎంపిక చేసుకున్న ఆల్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ చూడగానే, ఎవరు ఈ ఏలియన్ సుందరి? అనే సందేహం కూడా కలుగుతుంది. ఇతర గ్రహం నుంచి ఈ భూమ్మిదికి వచ్చిందా? అంటూ మాట్లాడుకునేంత ట్రిక్కీగా కనిపిస్తోంది. పండోరా గ్రహం మీద దిగిన ఏలియన్ కన్యలాగా కూడా కనిపిస్తోంది! అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి తమన్నా ప్రయోగం సూపర్‌హిట్ అయింది. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ తుఫాన్ లా దూసుకెళు తోంది. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్క్ వైట్ బ్యూటీ తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది. రోమియో, వివాన్ అనే చిత్రాలతోను బిజీగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ డ్రామాలోను తమన్నా నటిస్తోంది.



# రాజమౌళికి మద్దతుగా ఆర్జీవీ..



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి వివాదాస్పద డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మద్దతుగా నిలిచారు. దేవుడిని నమ్మే హక్కు ఎంత ఉందో, నమ్మకపోవడానికీ అంతే హక్కు ఉందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ఇదే విషయాన్ని చెబుతోందని ఆయన స్పష్టం చేశారు. రాజమౌళిని విమర్శిస్తున్న వారిపై వర్మ తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇటీవల తన కొత్త సినిమా 'వారణాసి' టైటిల్ లాంచ్ కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడుతూ, తనకు దేవుడిపై అంతగా నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పలువురు ఆయనను విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్జీవీ తన 'ఎక్స్' ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "రాజమౌళిపై విషం కక్కుతున్న వారు ఒకటి తెలుసుకోవాలి. భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం నమ్మకపోవడానికీ హక్కు ఉంది" అని వర్మ తెలిపారు."దేవుడిని నమ్మకపోతే ఆయనపై సినిమాలు ఎందుకు తీస్తున్నారన్న వాదన అర్థరహితం. ఆ లాజిక్ ప్రకారం గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? దెయ్యం సినిమా తీయాలంటే దెయ్యం అవ్వాలా?" అని ప్రశ్నించారు. దేవుడిని నమ్మకపోయినా, దేవుడే రాజమౌళికి వందల రెట్ల విజయాన్ని, సంపదను ఇచ్చాడని వర్మ అన్నారు.

అసలు సమస్య రాజమౌళి నాస్తికత్వం కాదని, పూజలు చేసి కూడా విఫలమైన వారిలో ఉన్న అసూయేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విమర్శల వెనుక ఉన్నది దైవభక్తి ముసుగులో ఉన్న అసూయ మాత్రమేనని వర్మ తేల్చిచెప్పారు. 'వారణాసి' సినిమాతో రాజమౌళి బ్యాంకు బ్యాలెన్స్ మరింత పెరుగుతుందని, విమర్శకులు అసూయతో ఏడవవచ్చని తన పోస్ట్‌ను ముగిస్తూ చివర్లో 'జై శ్రీరామ్' అని పేర్కొన్నారు.